
ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 11 నవంబరు , 2026 | పేజీలు : 6



వివరాలు మెయిన్‌లో

200 రోజులు పని కల్పించాలి



మునుగోడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో ఎమ్మెల్సీ సత్యం



సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఐ ధర్నా

ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను జాతీయ విపత్తుగా గుర్తించి, పంటలు నష్టపోయిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఆధ్వర్యంలో పలుచోట్ల ధర్నాలు, తహసీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పణ

వివరాలు మెయిన్‌లో

పోలీస్ క్వార్టర్స్‌లో మహిళా హోంగార్డు దారుణహత్య..

భర్తే హంతకుడా?

ప్రజాపక్షం/నల్లగొండ : పోలీస్ క్వార్టర్స్‌లో మహిళా హోంగార్డు దారుణ హత్యకు గురైన ఘటన నల్లగొండ జిల్లాలో కలకలం రేపింది. నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పోలీస్ క్వార్టర్స్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా హోంగార్డు మెహబూబ్ బీ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆమె భర్త సతీష్ గొంతు నులిమి హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెహబూబ్ బీ,సతీష్ మతాంతర వివాహం చేసుకున్నట్లు సమాచారం. అయితే కొంతకాలంగా వీరిద్దరి మధ్య తరచూ కుటుంబ కలహాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఈ క్రమంలోనే భార్యాభర్తల మధ్య వివాదం హత్యకు దారితీసిందా అనే కోణం లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు వెంటనే పోలీస్ క్వార్టర్స్‌కు చేరుకుని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తూ దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు దారితీసిన పరిస్థితులు, నిందితుడిగా అనుమానిస్తున్న భర్త పాత్రపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. మహిళా హోం గార్డు హత్య ఘటనతో పోలీస్ వర్గాల్లోనూ స్థానికంగా నూ ఆందోళన నెలకొంది.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, హత్యకు గల అసలు కారణాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

12 నుండి 18 వరకు మండలాల వారీగా చేయూత పింఛన్ల పంపిణీ

పింఛన్ల పంపిణీలో అనర్హులకు చోటు లేదు: కలెక్టర్

అన్ని గ్రామాల్లో వీబీజీ రామ్ జీ పనులు ప్రారంభించాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఈ నెల 12 నుండి 18 వరకు మండలాల వారీగా చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై సంబంధిత జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.పెన్షన్ల పంపిణీలో సంబంధిత ఎమ్మెల్సీలు,పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, పండగ వాతావరణంలో పెన్షన్లు పంపిణీ చేయాలని, ముందుగా ప్రజాప్రతినిధుల సమ్మతితో పెన్షన్ పంపిణీ చేసే తేదీలను ఖరారు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులకు పెన్షన్లు ఇవ్వరాదని,ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి పెన్షన్ ఇవ్వాలని, ఏదైనా దరఖాస్తు తిరస్కరిస్తే సరైన కారణాలతో గ్రామ పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని చెప్పారు.వీబీజీ రామ్ జీ కింద పనులు ప్రారంభించని గ్రామ పంచాయతీ ఉండకూడదని,అందువల్ల తక్షణమే అన్ని గ్రామ పంచాయతీలలో పనులు ప్రారంభించాలని,లేబర్ టర్న్ అవుట్ పెంచాలని,మంజూరైన పనులన్నీ గ్రౌండ్ కావాలని,ఫీడర్ ఛానళ్లలో పిచ్చి మొక్కల తొలగింపు,పూడికతీత,చెట్ల తొలగింపు చేపట్టాలని,ఇందుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ సహాయ ఇంజనీర్లు వెంటనే అంచనాలు రూపొందించి వారంలోగా వాటిని ఎంపీడీవోలకు పంపించాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,డీఆర్‌డిఓ శేఖర్ రెడ్డి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు,సంబంధిత అధికారులు హాజరయ్యారు.



దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణ

ప్రజాపక్షం/మోతె : మండల కేంద్రంలో పల్లెల పరివర్తన సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణ నిర్వహించడం జరుగుతుందని సొసైటీ చైర్మన్ పల్లెల లక్ష్మణ్ చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు నుంచి యాభై సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు, పురుషులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ఎస్‌బిఐ నల్లగొండ వారి సౌజన్యంతో ఉచితంగా పది రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన దివ్యాంగులు శిక్షణలో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లు, నాలుగు పాస్ ఫోటోలు వెంట తెచ్చుకోవాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



ప్రజాపక్షం/తుంగతుర్తి : మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని పోసి దాదాపు 15 రోజులుగా పడిగాపులు కాస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాలను ప్రారంభించలేదని తుంగతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన మోసపోయిన రైతులు ప్రభుత్వం ధాన్యం కొంటుందా, కొనదా అని అనుమాన పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే కేంద్రాలను ప్రారంభించి, కొనుగోళ్ళు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తునికి సాయిలు గౌడ్, మట్టిపెల్లి వెంకట్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు 2026 నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండలో జరుగుతున్న సందర్భంగా ఈ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటి సమావేశంలో వారు మాట్లాడారు. అఖిల భారత కిసాన్ సభ 1936లో స్థాపించబడిందని నాటి నుంచి దేశవ్యాప్తంగా రైతుల సమస్యలపై, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, అధ్యక్షురాలు వెంకటచంద్ర, అండం నారాయణమ్మ, షేక్ ఖజఖి, సుందరి రమాదేవి, గోలి భాగ్యమ్మ పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి



ప్రజాపక్షం/కోదాడ: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎలక్టోరల్ లిటరసి క్లబ్ (ఈఎల్‌సి) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు ఎన్నికల ప్రక్రియపై నియోజకవర్గస్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ సంతోష్ కిరణ్ ఎన్నికల డిప్యూటి అధికారి శైలజ లు హాజరై మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యత విలువలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. కోదాడ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు, పాఠశాల ఈఎల్‌సి కోఆర్డినేటర్లు రవి కుమార్, సైదులు, నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ఈఎల్‌సి గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

విశాలమైన భవనం నిర్మించేందుకు ప్రణాళిక



ప్రజాపక్షం/కోదాడ: పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు ప్రారంభించారు. అనంతరం జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ బోడేపూడి శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్‌గౌడ్ తో కలిసి రైతుల అవగాహన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సహకారంతో రూ.1.50 కోట్ల నిధులు సమకూర్చి ల్యాబ్, ఎక్సరే, స్కానింగ్ ఆపరేషన్ థియేటర్లు రైతుల విశ్రాంతి హాళ్లతో కూడిన విశాలమైన ఆధునిక వైద్యశాల భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బోడేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పశువైద్య శిబిరంలో 62 ఆవులు, గేదెలకు, 1138 గొర్రెలు, మేకలు, 140 కుక్కలు, కోళ్లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, పశువైద్యాధికారులు కొండేటి వీరారెడ్డి, డాక్టర్ విజయ, మధు, సిరిపురపు సురేంద్ర, కొండా సాయికృష్ణ, చంద్రకళ, బాణోతు కరుణ, వేనేపల్లి రవీందర్‌రావు, కంపాటి సాగర్, షేక్ నజీర్ పాల్గొన్నారు.

ఆరుకోట్ల అవినీతి అరోపణలు అవాస్తవం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: గత కొద్దిరోజులుగా హుజూర్‌నగర్ మున్సిపాలిటిలో ఆరుకోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న విషయం పుర ప్రముఖులకు విధితమే. కాని ఆ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ మెజార్టీ కౌన్సిలర్లతో కలిసి హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, కమిషనర్ సతీష్‌కుమార్ లు శ్వేతపత్రం విడుదల చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పాలకవర్గం సభ్యుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశ అనంతరం కౌన్సిలర్లతో కలిసి చైర్మన్, కమిషనర్ లు బడ్జెట్ శ్వేతపత్రం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు విడుదల చేసి మాట్లాడారు. కొంతమంది వ్యక్తులు ప్రతిపక్ష పార్టీలతో జతకట్టి లోపాయకారి ఒప్పందాలతో మున్సిపల్ ప్రతిష్టని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే ఒప్పుకునేది లేదని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ వివిధ మార్గాల ద్వారా సంవత్సరానికి సుమారు మూడుకోట్ల 30 లక్షలాదాయం సమకూరుతుందని తెలిపారు. ఇందులో ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికుల జీతాలు, వాహనాల అద్దెలు, ట్రాక్టర్లు, జెసిబిల డిజిల్ ఖర్చులు, కౌన్సిలర్ల వేతనాలు తదితర నిర్వహణ ఖర్చుల కోసం నెలకు సుమారు 24 లక్షలకు పైగా వ్యయం అవుతుందని వివరించారు. కౌన్సిల్ సమావేశంలో మొత్తం 28 మంది కౌన్సిలర్లుకు గానూ 22 మంది ఆమోదం తెలిపారని, మిగిలిన ఆరుగురు కౌన్సిలర్లు వ్యతిరేకించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతు కష్టం.. ధర వ్యాపారిదా?

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తున్న రైతులకు తమ పంటకు ధర నిర్ణయించుకునే హక్కు లేకుండా పోతోందని, రైతుల శ్రమను వ్యాపారులు దోచుకుంటున్నారని బీసీ యువ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల కష్టానికి తగిన ధర దక్కకపోతే వ్యాపారుల దోపిడీపై రైతుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వాలు నిర్ణయించిన ధరలకు యూరియా, అడుగు పిండి, పురుగుమందులను రైతులు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని, అలాంటప్పుడు రైతులు పండించిన పంటకు మాత్రం రైతులే ధర నిర్ణయించుకునే అవకాశం ఎందుకు ఉండటం లేదని ప్రశ్నించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, సామాన్య ప్రజలకు మాత్రం అధిక ధరలకు విక్రయించడం వ్యాపారుల దోపిడీకి నిదర్శనమని అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వద్ద క్వింటా ధాన్యాన్ని రూ.3,000 నుంచి రూ.3,200 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు, అదే ధాన్యాన్ని సామాన్య ప్రజలకు క్వింటాకు రూ.7,200 వరకు విక్రయిస్తూ అటు రైతులను, ఇటు వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజు, నాయిని భాస్కర్, పట్టేటి రమేష్, బోయిన ఉపేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అనురాధ



ప్రజాపక్షం/తుంగతుర్తి : సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిపి తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు వరుసగా మూడో సారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు మహిళలను రాజకీయ చైతన్యవంతులుగా చేసేందుకు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, ఎమ్మెల్యే మందుల సామేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపికైన ఏకశ్రీ



ప్రజాపక్షం/నేరేడుచర్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని కె. ఏకశ్రీ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. మండల రెవిన్యూ అధికారి అదేశాల మేరకు ఈనెల 9న నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ వనపర్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వచ్ఛమైన, పవిత్రమైన ఓటర్ల జాబితా అనే అంశంపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎస్‌కె సమీనా, ఎస్‌కె సమీరా, గోపి, కె ఏకశ్రీ డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనేపథ్యంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా ఏకశ్రీ జిల్లాస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ నీరజ, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/అనంతగిరి: రైతాంగ సమస్యలపై దేశవ్యాప్తంగా చర్చించి, రైతుల హక్కుల, వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి కార్యచరణ రూపొందించేందుకు రైతు సంఘం అఖిలభారత మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆ మహాసభలకు రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో రైతుసంఘం మహాసభలను విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలకు రైతుల ఐక్యతను చాటుతూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గొపతి బిక్షమయ్య, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీకమాస పూజలు ప్రారంభం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం కార్తీకమాస పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, రుత్విక్ వరణము, దీక్షాధారణ, పంచగవ్యప్రాసన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలను ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాసశర్మ, దేవులపల్లి సుబ్రమణ్యశర్మలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస గౌడ్, గజ్జి ప్రభాకర్, కీత మల్లిఖార్జున్‌రావు, ఆలయ కార్యనిర్వాహణధికారి గుజ్జుల కొండారెడ్డి, కంచర్ల శ్రీనివాసరెడ్డి, చిన్నం సురేష్, కుక్కడపు కోటేశ్వరరావు, కోట సూర్యప్రకాశ్‌రావు పాల్గొన్నారు.



చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/చిట్యాలఃు ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తన నివాసంలో మంగళవారం రోజున లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఖర్చులు పెనుభారంగా మారుతున్న నేపథ్యంలో సహాయనిధి ఉపయోగకరంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడి జన్మదినం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, నిత్యం కార్మికుల హక్కులకై అలుపెరగని పోరాటాలు చేస్తున్న యరగాని నాగన్న గౌడ్ జన్మదిన వేడుకలను ఐఎన్‌టియుసి అనుబంధ వివిధ కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హుజూర్‌నగర్‌లోని ఇందిరా భవన్‌లో ఐఎన్‌టియుసి కార్మికులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను నాగన్నగౌడ్ దంపతులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, చిట్యాల అమరనాథ్ రెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, మద్దం నాగేందర్, పాశం రామరాజు, చింతకాయల రాము, చప్పిడి సావిత్రి, గద్దం వెంకటమ్మ, చౌదం శివపార్వతి, డీలర్స్ అమ్మతుల్లా, రాగం లింగయ్య పాల్గొన్నారు.

వైద్యులను సంప్రదించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ఃు చిన్న ఆరోగ్య సమస్యే కదా అని నిర్లక్ష్యం చేయకుండా, ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని ఈఎన్‌టి వైద్యులు డాక్టర్ వధువన్, డెంటల్ వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆర్‌కె హాస్పటల్‌లో దంతాలు, ముక్కు, చెవి, గొంతు సంబంధిత సమస్యలకు ఉచిత ఓపి వైద్య సేవలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతినెల 10వ తేదీన ఉచిత ఓపి సేవలు అందించనున్నట్లు తెలిపారు. హాస్పటల్ మేనేజ్‌మెంట్ మామిడి వెంకటేష్, హాస్పటల్ స్టాఫ్ పాల్గొన్నారు.



కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వివాదం

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: మున్సిపాలిటిలో మంగళవారం జరిగిన కౌన్సిల్ సభ్యుల ప్రత్యేక సమావేశంలో కౌన్సిలర్ల మద్య తీవ్ర వాగ్వివాదం, గందరగోళం నడుమ సాగింది. కౌన్సిలర్ల మద్యలో జరిగిన ఈ తీవ్ర విగ్వివాదం మహిళ కౌన్సిలర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యుల జోక్యం ఉంటోందన్న ఆరోపణలే ఈ వివాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ వ్యవహారంపై మహిళ కౌన్సిలర్లు గతంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన తగు చర్యలు తీసుకోలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు తెలిపిన ప్రకారం మున్సిపాలిటి నూతన పాలక వర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు నుమారుగా ఆరుకోట్ల పది లక్షల రూపాయల నిధులు ఏ విధంగాఖర్చు చేశారు అనే అంశాలపై పలువురు అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు ప్రశ్నిస్తే తమ పార్టీకి చెందిన తమ పార్టీకి చెందిన చైర్మన్ తో పాటు తోటి కౌన్సిలర్లు తమపై దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ ఆరోపించారు. తమకు తెలియకుండా నిధులన్ని డ్రా చేయడం ఏమిటని ప్రశ్నిస్తే కనీసం సమాచారం అందించడం లేదంటూ పైగా తమపైనే అరోపణ చేస్తున్నారంటూ మహిళ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గం కావడం కౌన్సిల్ సమావేశంలో నిరసన వ్యక్తం చేయడం కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన వర్గపోరు మరోసారి చర్చనీయాంశంగా మారింది.

ఎస్‌జిఎఫ్ఐ జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు ఎస్ఆర్ఎం విద్యార్థులు



ప్రజాపక్షం/కోదాడ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో కోదాడ ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 9న కోదాడలో సిసిరెడ్డి కాన్వెంట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఎస్ఆర్ఎం స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్17 విభాగంలో 9వ తరగతి విద్యార్థి షణ్ముక ప్రియ, అండర్ 14 విభాగంలో 7వ తరగతి విద్యార్థులు పి.ఆర్తిశ్రీ, ఎ.తేజవికాస్, ఉమా మహేష్‌లు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి విజేతలను అభినందించి మాట్లాడారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉత్తమమైన శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలువ మరమ్మతులు ప్రారంభం



ప్రజాపక్షం/చిట్యాలఃు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో విబి రాంజీ ఉపాధి పథకం కింద పెద్ద చెరువు అలుగు నుంచి వృథాగా పోతున్న నీటిని కింద ఉన్న గొలుసుకట్టు చెరువులకు మళ్లించేలా కాలువల మరమ్మత్తు పనులను గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటం వెంకటేశం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కరువు పరిస్థితులు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు పాంప్లాంట్లు, ఇంకుడు గుంతలు, గొలుసుకట్టు కాలువల ద్వారా నీటిని వృథా కాకుండా సంరంక్షించుకోవాలని సూచించారు. ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో సాగునీటి, తాగునీటి సమస్యలను కొంత వరకు అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మర్రి హరీష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, గంటల పుల్లారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చేకూరి మల్లేష్, కారోబార్‌తో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

పల్లె వెంకన్నను పరామర్శించిన ఎమ్మెల్సీ





ప్రజాపక్షం/చండూరుఃు చండూరు మండల కాంగ్రేస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ,బంగారిగడ్డ మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న మాతృమూర్తి ఇటీవల కాలంలో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మంగళవారం బంగారిగడ్డలో పల్లె సత్తమ్మ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్లె వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య , సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , మాజీ జడ్‌పిటిసి మాదగోని విజయలక్ష్మి , సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య , బొడ్డు వెంకటేశ్వర్లు , సిపిఐ జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు , ప్రజాపక్షం చండూరు రిపోర్టర్ కర్నాటి వెంకటేశం , గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్య గౌడ్ , మాదగోని అరుణ్ గౌడ్ , ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దం నవీన్ , మండల అధ్యక్షుడు కొండ్రెడ్డి సాయి , తలారి ముత్తయ్య ,బోయపల్లి నవీన్ , పల్లె నాగరాజు , పల్లె యాదయ్య , వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలతో రైతులకు మేలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; నో ప్యాడీ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా వరి పంట కంటే ఆరు తడి పంటలతో రైతులకు మేలు చేకూరుతుందని అనే నినాధంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై మంగళవారం మండల వ్యవసాయ అధికారి రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆయన సందర్శించి అక్కడికి వచ్చిన రైతులతో సంభాషించి ఆరుతడి పంటల సాగు వలన కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు.

రూ.4,000 తగ్గకుండా కొనుగోలు చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ధాన్యం ధర క్వింటాలుకు రూ.4,000 తగ్గకుండా రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని ఎంసీపీఐ యు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆల్ ఇండియా కిసాన్ సభ నాయకుడు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో రైస్ మిల్లర్లు ధాన్యం ధరలను విపరీతంగా తగ్గించి కొనుగోలు చేస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు సరైన ధర రాక తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు, మిల్లర్లకు ఇద్దరికీ నష్టం కలగకుండా ధాన్యం క్వింటాలుకు రూ.4,000 తగ్గకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సీజన్ లో ఎల్ నినో కరువు పరిస్థితులు, సాగునీటి తీవ్ర ఇబ్బందుల నడుమ రైతులు అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టి ధాన్యాన్ని పండించారని పేర్కొన్నారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, ఓంకారేశ్వర మందిరానికి రూ.1,108 కోట్లు ఎలా కేటాయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు కళాశాలల్లో తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.

వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ఃు వస్త్ర ప్రపంచంలో ఎంజి షాపింగ్ మాల్ తనదైన నాణ్యతతో వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందని షాపింగ్ మాల్ అధినేత సాగిరాజు మధుసూదన్ రాజు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజి షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో దసరా, దీపావళి పండుగను పురస్కరించుకొని వెయ్యి రూపాయల కొనుగోలుపై లక్కీ డ్రా కూపన్‌లో మొదటి బహుమతి జుపిటర్ ద్విచక్ర వాహనాన్ని గెలుచుకున్న తుమ్మ హరీష్ వాహనాన్ని అందజేసి మాట్లాడారు. ఈనెల 8న బిగ్‌బాస్ ఫేమ్ ర్యూన్సీ లక్కీ డ్రాలో మొదటి బహుమతి విజేతను ఎంపిక చేసినట్లు గుర్తు చేశారు. లక్కీ డ్రాతోపాటు కూపన్లు కూడా అందజేశామని లక్కీ డ్రా తీయడం పూర్తి అయింది కానీ కూపన్లను మాత్రం సంక్రాంతి వరకు వినియోగదారులు వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ సభ్యులు వెంకట పద్మావతి, తనూజ్ వర్మ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ఃు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జాతీయ రహదారి 65పై అంజనాపురి చౌరస్తా, కొత్త మార్కెట్ చౌరస్తా, ఈనాడు జంక్షన్ తదితర ప్రమాద ప్రభావిత ప్రాంతాల వద్ద రహదారి భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను తొలగించడంతోపాటు, వాహనదారులకు ఇబ్బంది కలిగించే వ్యాపార బోర్డులను తొలగిస్తున్నామని తెలిపారు. రహదారుల వెంట పెరిగిన పొదలను తొలగించడం, అవసరమైన ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రోడ్డు ప్రమాదాల పునరావృతం కాకుండా ప్రమాద స్థలాలను ప్రత్యేక బృందాలతో పరిశీలిస్తూ, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు.



చెరువుగట్టులో ప్రభుత్వ విప్ వీరేశం పూజలు

ప్రజాపక్షం/నల్లగొండ(నార్కట్ పల్లి) :మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.కార్తీక మాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,స్థానిక నాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

ఎండిన పంటల పరిశీలన



ప్రజాపక్షం/నాంపల్లి : మండలంలోని సుంకిశాల,పెద్దాపురం గ్రామాలలో మంగళవారం సుంకిశాల సర్పంచ్ కలకొండ దుర్గయ్య,వ్యవసాయ విస్తరణ అధికారులు రాధిక, కవిత ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి,పంట నష్టం కింద ఫోటోలు అప్‌లోడ్ చేశారు.ఎవరైనా రైతుల పంటలు ఎండిపోయి ఉంటే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేసి నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఎల్ నినో ప్రభావం వల్ల యాసంగిలో వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు శేఖర్,అంజయ్య పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాపక్షం/నకిరేకల్ : ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూఆశావర్కర్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంప్ కార్యాలయంలో ఆయన వ్యక్తిగత కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు నిరంతరం వైద్యం అందిస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.ఆశా వర్కర్లకు వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఆశా వర్కర్ల జిల్లా నాయకులు జి.సైదమ్మ,కవిత,బి.నవనీత,ఎస్.రేణుక,బి.లక్ష్మి, పార్వతమ్మ,సిహెచ్ జానకి,లింగమ్మ,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



గణేష్‌కు రూ.12 వేల ప్రోత్సాహకం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పట్టణానికి చెందిన యువ హాకీ క్రీడాకారుడు రావుల గణేష్ జాతీయ హాకీ జట్టుకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక కావడం అభినందనీయమని గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు.జాతీయ స్థాయిలో రాణించేందుకు గణేష్‌కు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో హాకీ బ్యాట్ కొనుగోలు నిమిత్తం రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన ఏకైక క్రీడాకారుడిగా గణేష్ గుర్తింపు పొందడం నల్లగొండ జిల్లాకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారని, క్రీడాకారులకు అవసర



మైన సహకారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ అల్లి సుభాష్, నల్లగొండ జిల్లా హాకీ కోచ్ అజర్ అలీ,పీఏ రాంప్రసాద్,మాదగోని కృష్ణ,మాగంటి రాఘవరావు,జక్కుల మహేష్ పాల్గొన్నారు.

మండల సమావేశంలో సమస్యల ఏకరువు



ప్రజాపక్షం/నకిరేకల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులకు మొరపెట్టుకున్నారు.విద్యుత్ సరఫరా,మహిళా సమాఖ్య భవన నిర్మాణం,తాగునీటి వసతులు తదితర సమస్యలను ప్రస్తావించారు.మంగళవారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నకిరేకల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో నాలుగేళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు ఇప్పటికీ వైరింగ్ కనెక్షన్లు ఇవ్వలేదని,మంజూరైన మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.గ్రామసభలకు అధికారులు హాజరు కావడం లేదని,ఆరుతడి పంటల సాగుకు వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలను స్పష్టం చేయాలని కోరారు.ఈసమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జి.బ్రహ్మచారి,ఐసీడీఎస్ సీడీపీవో అస్త అంజుమ్, తహసీల్దార్ యశ్వంత్‌రాజ్,ఏపీవో రమణయ్య,ఏవో ఎండీ జానీమియా,ఎంపీవో రజిత, ఎంఈవో మేక నాగయ్య,సర్పంచులు పొట్ట బత్తుల జయమ్మ వెంకటేశం,బీరవోలు సుకన్య శేఖర్ రెడ్డి,దిగోజు లతా వెంకటాచారి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లపై బిఆర్ఎస్ సర్పంచుల ఫిర్యాదు

ప్రజాపక్షం/నాంపల్లి :గ్రామ పంచాయతీలు,గ్రామ సభలకు సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని నాంపల్లి మండలానికి చెందిన పలువురు సర్పంచులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డిని కలిశారు.తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గ్రామ పంచాయతీలు , మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయడానికి జీవో 33ను 11 అక్టోబర్ 2024న జారీ చేసింది. అప్పట్లో సర్పంచులు లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్లను కమిటీ చైర్మన్లుగా నియమించింది.కొత్తగా సర్పంచులు ఎన్నికైనా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సర్పంచులకు సమాచారం ఇవ్వడం లేదని,జీవో నంబర్ 33ను రద్దు చేసి కొత్త జీవో ఇచ్చేలా చూడాలని సర్పంచులు కోరారు. న్యాయ నిపుణులతో సంప్ర



దించి ముందుకు వెళ్దామని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వారికి సూచించారు.కేటీఆర్,జగదీష్ రెడ్డిని కలిసిన వారిలో సర్పంచులు కడారి శ్రీశైలం యాదవ్,నక్క చంద్రశేఖర్, నడింపల్లి శ్రీలక్ష్మి యాదయ్య గౌడ్, సాగర్ల యాదయ్య,దామెర శోభ సహదేవ్, పెరికేటి రమేష్, కోరే దేవేంద్ర సైదులు,మంటిపెల్లి మణిమాల శ్రీశైలం యాదవ్,పల్లె వెంకటేష్ గౌడ్ ఉన్నారు.

అత్యవసర శస్త్ర చికిత్సతో మహిళకు ప్రాణదానం



ప్రజాపక్షం/చింతపల్లి : తలకు గాయమవడంతో మలకోపేటా యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెదడుకు అత్యవర శస్త్ర చికిత్స చేసి ఓ మహిళ ప్రాణాలు కాపాడినట్లు యశోదా ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో యశోదా ఆసుపత్రి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన జల్లాల మల్లమ్మ రోడ్డు ప్రమాదంలో తలకు గాయమవడంతో సిటీ స్కాన్‌లో ఎడమ వైపు ఫ్రంటల్ ఎక్స్‌ట్రాడ్యూరల్ హెమటోమా మెదడుపై ఒత్తిడి కలిగిస్తూ మెదడును మధ్య రేఖనుంచి పక్కకు నెట్టినట్లు వైద్యులు గుర్తించారు. న్యూరో సర్జన్ డా॥శ్రీనివాస్ బొట్ల ఆధ్వర్యంలో అత్యవసర శస్త్ర చికిత్స నిర్వహించి టెరియోనల్ క్రేనియోటమీ ద్వారా రక్తం గడ్డను తొలగించి, ఊపిరితిత్తులలో గాలిని తొలగించుటకు డ్రెయిన్ అమర్చి చికిత్స అందించామన్నారు. తదనంతరం పూర్తి ఆరోగ్యవంతురాలిగా ఆమెను డిశ్చార్జ్ చేశామన్నారు. యశోదా ఆసుపత్రి అరుదైన శస్త్ర చికిత్సలకు నెలవని వారు అన్నారు. ఈకార్యక్రమంలో వాసుకిరణ్‌రెడ్డి, వేంకటేశ్వర్లు, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



దయాకర్‌ను పరామర్శించిన శాసనమండలి చైర్మన్ గుత్తా

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు,48వ వార్డు కార్పొరేటర్ యామ కవిత భర్త యామ దయాకర్‌ను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కాలికి గాయం కావడంతో యామ దయాకర్ ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,పట్టణంలోని యామ దయాకర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా దయాకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,గాయం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇంద్రసేనా రెడ్డి,మధుసూదన్ రెడ్డి,కట్టా వెంకట్ రెడ్డి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల విత్తనాలే అందుబాటులో ఉంచాలి



ప్రజాపక్షం/హాలియా:రబీ సీజన్లో విత్తన వ్యాపారులు ఆరుతడి పంటల సాగుకు ఉపయోగపడే విత్తనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం హాలియాలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తనాలు విక్రయించే వ్యాపారులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నీటి లభ్యత తక్కువ ఉన్న దృష్ట్యా వ్యాపారులు ఆరుతడి పంటలకు అనుకూలంగా ఉండే విత్తనాలను మాత్రమే అందుబాటులో ఉంచాలని సూచించారు. విత్తనాల కోసం షాపులకు వచ్చే రైతులతో మాట్లాడి వారు తక్కువ నీటితో సాగయ్యే పంటలను మాత్రమే వేసేలా సూచనలు చేయాలని చెప్పారు. డివిజన్ సహాయ సంచాలకులు సరిత,మండల ఏవో వెంకన్న పాల్గొన్నారు.

నూనెగూడెం-గుండాల గ్రామాల మధ్య లోలెవల్ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడో



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అభివృద్ధికి మోక్షం కలగడం లేదు. ఎంతో మంది పాలకులు వచ్చిపోతున్నా నేటికి మండలంలో పరిస్థితి మాత్రం అంతంత మాత్రమే, ఎంత మంది పాలకులు మారుతున్నా, పార్టీలు అధికారాలు చేపడుతున్నా నేటికి గుండాల మండలంలోని నూనెగూడెంగుండాల గ్రామాల మధ్య లో లెవల్ బ్రిడ్జికి మాత్రం మోక్షం కలగడం లేదు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా పాలకులకు లోలెవల్ బ్రిడ్జి గుర్తుకు వస్తుంది కానీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత లో లెవల్ బ్రిడ్జి ని మాత్రం మరిచి పోతున్న పరిస్థితి నెలకొంది. కేవలం ఎన్నికల కోసం మాత్రమే లో లెవల్ బ్రిడ్జి పాలకులకు గుర్తుకు వస్తూ ఓట్లు రాల్చే విధంగా తయారయిందని ప్రజలు అనుకుంటున్న పరిస్థితి. వర్షా కాలంలో చిన్న వర్షానికే ఈ లో లెవల్ బ్రిడ్జిపై నుండి నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు పూర్తి స్థాయిలో బంద్ కావడం జరుగుతుందని అన్నారు. వరంగల్ జిల్లా, నల్గొండ జిల్లాల మధ్య బిక్కేరు వాగుపై ఉన్న ఈ లో లెవల్ బ్రిడ్జిని హై లెవల్ బ్రిడ్జిగా నిర్మించినట్లయితే ఎంతో మంది ప్రయాణీలు రాకపోకలకు సుగుమం అవుతుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్పందించి లో లెవల్ బ్రిడ్జిని హై లెవల్ బ్రిడ్జిగా మార్చి ప్రజలకు మేరుగైన ప్రయాణాన్ని కల్పించాలని కోరుతున్నారు.



స్మార్ట్‌కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/ఆత్మకూరు(యం): అర్హులైన లబ్ధిదారులంద రికీ రేషన్ స్మార్ట్ కార్డులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ లావణ్య, డిప్యూటీ తహసిల్దార్, సర్పంచ్ బీను ధనలక్ష్మి చందర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మా రెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రానికి అక్షిత గర్వకారణం



ప్రజాపక్షం/చింతపల్లి : త్రో బాల్‌లో పోటీల్లో పసిడి పతకం సాధించిన అక్షిత రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని బిఆ ర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ అన్నారు. మండల పరిధిలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన అక్షిత తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్‌లో నిర్వహించి జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరుపున ఆడి, అద్భుత ప్రతిభ కనబర్చి స్వర్ణ పతకం సాధించింది. దీంతో అక్షిత భారత జట్టుకు ఎంపిక కావ డంతో మంగళవారం కెటిఆర్ ఆమెను అభినందించి సన్మాం చారు. అదేవిధంగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమా వత్ రవీంద్రకుమార్ అక్షితకు ఆర్థిక సాయం అందించి, అభి నందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ మాచర్ల శ్రీశైలం, అండేకర్ అశోక్, ఉపసర్పంచ్ పగడాల వెంకటయ్య, జగ తయ్య పాల్గొన్నారు.

లక్ష్మీప్రియకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మాజీ ఎంఎల్‌పి రమావత్ రవీంద్రకుమార్ కుమార్తె రమావత్ లక్ష్మీ ప్రియ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం హైదరాబాద్ తెలం గాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసంద ర్భంగా కేటీఆర్ లక్ష్మీ ప్రియకు జన్మదిన భవిష్యత్ ఉండా లని, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలి ఆకాంక్షించారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లాలో సైబర్ నేరాల నివారణ,ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సైబర్ క్రైమ్ అవగా హన పోస్టర్లను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జి.రమేష్,డీఎస్పి సైబర్ క్రైమ్స్ టి.లక్ష్మీనా రాయణ పాల్గొన్నారు.ఈ పోస్టర్ల ద్వారా మీ వ్యక్తి గత సమాచారాన్ని కాపాడుకోండి అనే సందే శాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచిం చారు.ముఖ్యంగా బ్యాంకు అధికారులమని,కస్ట మర్ కేర్ సిబ్బందిమని లేదా ఇతర ప్రభుత్వ అధి కారులమని చెప్పి ఫోన్ చేసే గుర్తుతెలియని వ్యక్తు లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ,ఏటీఎం



పిన్,సీవీవీ,పాస్‌వర్డ్‌లు,బ్యాంకు ఖాతాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని వెల్లడించ కూడదని హెచ్చరించారు. నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీ4సీ ద్వారా జిల్లావ్యాప్తంగా నిరంతరం సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు సురక్షిత మైన డిజిటల్ వినియోగంపై అవగాహన కల్పిస్తు న్నట్లు తెలిపారు.

రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ధాన్యం ధర క్వింటాలుకు రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైస్ మిల్లర్లకు సూచించారు. మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో ధాన్యం ధరలు తగ్గించి కొను గోలు చేస్తున్నారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో వెంటనే స్పందించి మిర్యాలగూడ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేక అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రైతులకు ఎలాంటి నష్టం కలగ కుండా ధాన్యం క్వింటాలుకు రూ.3,500 తగ్గ కుండా కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లను ఆదే శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, వారు ఆర్థికంగా నష్టపోకుండా చూడా ల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. అనం తరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మిర్యాల గూడ నియోజకవర్గంలోని ప్రతి రైస్ మిల్లులో ధాన్యం క్వింటాలుకు రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ భోగవెల్లి వెంక టరమణచౌదరి, గందె రాము, గోళ్ల రామశేఖర్, గంట సంతోష్‌రెడ్డి, గుడిపాటి శ్రీనివాస్, బండారు కుశలయ్య, రేపాల అంతయ్య, జెయిని మురళి తదితరులు పాల్గొన్నారు.

అధికారిక లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు

ప్రజాపక్షం/తుర్కపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామా నికి చెందిన ఆర్మీ జవాన్ పల్లపు మహేందర్(మ హేష్) రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన అంత్యక్రియలను మంగళవారం మిలటరీ అధికారులు అధికారిక లాంచనాలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున జగదేవ పురం మండలం పీర్లపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహేందర్ పార్థివదే హాన్ని పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం తుర్కపల్లి మండల కేంద్రం నుండి కొండాపురం వరకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, అధికా రులు, ప్రజాప్రతినిధులు,స్నేహితులు బంధువులు తో కలిసి భారీ ఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించి పార్థివదేహంతో అంతిమయాత్ర నిర్వహించారు. అనంతరం కొండాపురం గ్రామంలో ఆయన అంత్యక్రియలకు మిలట్రీ ఆర్మీ ఆర్డినెన్స్ కోర్ ఏవోసి సెంటర్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో



టిఎఎస్ఎఎడ్ కోటర్ తెలంగాణ వారి ఆధ్వ ర్యంలో ప్రభుత్వ మిలటరీ అధికార లాంఛనా లతో అంత్యక్రియలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ.సి సెంటర్ ఆర్మీ అధికా రులు,యాదాద్రి భువనగిరి జిల్లా సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్, తుర్కపల్లి ఎస్సై శివ కృష్ణ, బొమ్మలరామారం ఎస్సై శ్రీశైలం యాదవ్ తో పాటు జిల్లా నలుమూలల నుండి ఆర్మీ సిబ్బంది, గ్రామస్తులు, బంధువులు, జర్నలిస్టులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దానయ్య మృతికి ప్రముఖుల నివాళులు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: అనారో గ్యంతో బాధపడుతూ చికిత్స పొంది మృతి చెందిన పోచంపల్లి ప్రథమ మండల అధ్యక్షుడు బడుగు దానయ్య(68) పార్థివ దేహాన్ని మంగళ వారం పలువురు రాజకీయ ప్రముఖులు సంద ర్శించి పుష్పాంజలి సమర్పించి బాధిత కుటుంం బానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మాజి మంత్రి ఉమామాధవ రెడ్డి,జడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పిఎసి



ఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత లవ కుమార్‌లు సీని యర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి,మర్రి నర్సింహారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ వంగూరి పాండు మృతుని పార్థీవ దేహానికి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

శ్రీజా రెడ్డి ఆచూకీ కోసం మంత్రి కోమటిరెడ్డి నిరంతర ప్రయత్నాలు

ప్రజాపక్షం/నల్లగొండటౌన్ : అమెరికాలోని బోస్టన్ యూనివర్సి టీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న నల్గొండకు చెందిన కోయ శ్రీజా రెడ్డి ఆచూకీ కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.శ్రీజా ఆచూకీని త్వరగా కనుగొనా లని ఇప్పటికే బోస్టన్ భారత కాన్సులేట్ జనరల్,కేంద్ర విదేశాంగ శాఖ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఈమెయిల్స్ ద్వారా విజ్ఞప్తి చేశారు.తాజాగా బోస్టన్‌లోని తానా ప్రతినిధి కృష్ణప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి,శ్రీజా ఆచూకీ కోసం స్థానిక పోలీసు లతో సమన్వయం చేసుకుంటూ చర్యలు వేగవంతం చేయాలని కోరారు.మంత్రి పంపిన ఈమెయిల్స్ ఆధారంగా స్థానిక పోలీసుల సహకారంతో శ్రీజా ఆచూకీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని తానా ప్రతినిధి కృష్ణప్రసాద్ మంత్రికి వివరించారు.బోస్టన్ పోలీసు లకు తానా ప్రతినిధులు ఇప్పటికే ఫిర్యాదు చేయడంతో పాటు, కేసు దర్యాప్తు పురోగతి, తాజా వివరాలు తెలుసుకునేందుకు పోలీస్ స్టేష న్‌ను సందర్శించి అధికారులతో మాట్లాడారు.మంత్రి ఆదేశాల మేరకు మంత్రి కార్యాలయం నుంచి ప్రతి గంటకోసారి సంబంధిత అధికారులతో సంప్రదిస్తూ దర్యాప్తు పురోగతి, తాజా అప్‌డేట్స్‌ను సేకరిస్తున్నారు. శ్రీజా త్వరలోనే సురక్షితంగా ఆచూకీ లభిస్తుందనే ఆశాభావంతో కుటుంబ సభ్యులు,తానా ప్రతినిధులు,అధికారులు ఎదురుచూస్తున్నారు.

కార్తీక మాసం సందర్భంగా టిజిఎస్ఆర్టిసి ప్రత్యేక సర్వీసులు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : కార్తీక మాసం సందర్భంగా తెలం గాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సూర్యాపేట డిపో నుండి ప్రత్యేక డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చి నట్లు డిపో మేనేజర్ వి. సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. పంచారామ ప్యాకేజీ ద్వారా నవంబర్ 15, 22, 29, డిసెం బర్ 6 తేదీలలో (ప్రతి ఆదివారం) డీలక్స్ బస్సులలో ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధ పంచారామ క్షేత్రాలు (అమరావ తి, భీమవరం, పాల కొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట) దర్శించుకో వచ్చన్నారు. అరు ణాచల గిరి ప్రదక్షణ కొరకు నవంబర్ 22న సూపర్ లగ్జరీ బస్సు లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ యాత్రలో దిగువ తిరుప తిలో అలివేలు మంగాపురం, కంచి కామాక్షి, అరుణాచలం, గోల్డెన్ టెంపుల్, కాణిపాకం దర్శించుకో వచ్చన్నారు. అయ్యప్ప భక్తుల కోసం శబరిమల యాత్ర ప్రత్యేక బస్సులు కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జి. ఏకాంబరం సెల్. 9951613278, 738283 6177, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వి.సింగ్ 7382835445, స్టేషన్ మేనేజర్లు డిసి నాయక్ 7382835457, బొజ్జ సైదులు 72868 9715 7లను సంప్రదిం చాలని కోరారు.

ఫారెస్ట్ పరిధిలో బస్ షెల్టర్ నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై కేసు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పోచంపల్లి మండలం నారాయ ణగిరి మోడల్ స్కూల్ బస్ స్టాప్ వద్ద ఫారెస్ట్ పరిధిలో ఉన్న ప్రధాన రోడ్డు ప్రక్కన నిభందనలకు విరుద్ధంగా బస్ షెల్టర్ నిర్మాణం చేప డుతున్న వ్యక్తులపై చౌటుప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సత్యనారా యణ కేసు నమోదు చేశారు. బస్ షెల్టర్ నిర్మాణం కోసం ఇటు కలు,ఇసుక,సిమెంట్ స్పాట్ లో వేసి మంగళవారం జేసిబితో చెట్ల పొదలు పెకిలించి చదును చేస్తుండగా సమాచారాన్ని అందుకున్న ఫారెస్ట్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని నిర్మాణాన్ని అడ్డుకో పోగా కూలీలు గొడవకు దిగారు.బాధ్యులైన వారి వద్ద నుండి వివ రణ తీసుకొని అటవి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి ఫలానా విధించారు.జేసిబితో తవ్విన స్థలం కొలతలూ,నరికిన చెట్ల వివరాను అధికారులు నమోదు చేశారు.అటవి శాఖా పరిధిలో ఎలాంటి ప్రజావసరాలకైనా నిర్మాణాలు చేపట్టాలన్నా,చెట్లను నరికి వేయాలన్నా ,మైనింగ్ తవ్వకాలు చేయాలన్నా తప్పనిసరిగా అటవి శాఖ అనుమతులు తీసుకోవాల్సిందేనన్న విషయం అందరికి తెలి సిందే.అధికారుల చర్యలతో అక్రమ నిర్మాణ పనులను నిలిపివే శారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌తో పాటు డిఆర్‌వో ఉన్నారు.



కరువు సహాయక చర్యలు చేపట్టాలి

సిపిఐ ఆధ్వర్యంలో పలుచోట్ల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా



ప్రజాపక్షం/చింతపల్లి : ఎలినినో ప్రభావంతో వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో పంట దిగుబడి లేక నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరారావు హాజరయి మాట్లాడారు. ఎలినినో ప్రభావంతో ఎండిన పత్తి, మిర్చికి రూ. 50వేలు, వరికి రూ. 30వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. బ్యాంకుల్లో రైతుల రుణాలు రీ షెడ్యుల్ చేస్తూ వడ్డీ మాఫీ చేయాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందిచాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావ్, బుచ్చయ్య, వెంకటయ్య, శేఖరాచారి, లక్ష్మయ్య, రామకృష్ణ, శంశొద్దిన్, మల్లేష్, యాదయ్య, రాములు, కృష్ణయ్య, దశరథం, పరుశరాములు, పాపా, నర్సింహ్మ పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి



ప్రజాపక్షం/చందంపేట; నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చందంపేట మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య మాట్లాడుతూ ఎలినినో ప్రభావంతో మండలంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి వెంగళయ్య, సర్పంచ్ మంగ్లీ, సినియర్ నాయకులు శేఖర్‌రెడ్డి, కృష్ణా రెడ్డి, లాలయ్య, దీవిలాల్, కిష్టయ్య, హనుమంతు, భిక్షమయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మహాధర్నా



ప్రజాపక్షం/మర్రిగూడ :దేశం,రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల కరువు తాండవిస్తుందని, వరి చేలు,పత్తి చేలు, మిరప తదితర పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని,దీన్ని జాతీయ విపత్తుగా గుర్తించి ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సరిపడా వర్షాలు కురవక రైతులు వేసిన అన్ని రకాల పంటలు నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండు, మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘువయ్య,జక్కుల అంజయ్య, సత్యం,కొట్టాల సర్పంచ్ కలెట్ల లింగయ్య,సీనియర్ నాయకులు గోని వెంకటయ్య,మాజీ వైస్ ఎంపీపీ కొట్టం యాదయ్య,ఎర్రజాల మహేందర్,వేముల సత్తయ్య,బాలకృష్ణ,అబ్బనగోని కృష్ణయ్య,పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు.

నేరేడుగొమ్ము తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



ప్రజాపక్షం/నేరేడుగొమ్ము; ఎల్‌నినో ప్రభావంతో వర్షాపాతం తగ్గి కరువు పరిస్థితులు ఏర్పడడంతో తెలంగాణలో రైతాంగం, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తి దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి బొమ్ము రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుగొమ్ము తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఇంచార్జీ ఆర్ఐ సునీల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బిక్షమయ్య, లక్ష్మయ్య, బిక్షమయ్య, సైదులు, మంగునాయక్, వెంకటయ్య, అంబలి, బామిని, వెంకటి, హనుమంతు, గణేష్, రతన్, కొండల్, శంకర్, శ్రీను, వెంకటమ్మ, అంజమ్మ, శ్రీకాంత్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిన రైతాంగానికి పరిహారం అందించాలి



ప్రజాపక్షం/డిండి; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్‌నినో ప్రభావం చేత పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు డిండి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. వరికి ఎకరాకు రూ. 30వేలు, మిరపకు రూ. 50వేలు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండి. మైనోద్దిన్, సిపిఐ డిండి మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిపిఐ డిండి మండల కార్యవర్గ సభ్యులు హుస్సేన్, కేశవులు, ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ప్రవీణ్, పార్టీ గ్రామశాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరువు నిధులు విడుదల చేయాలి



ప్రజాపక్షం/చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ చిట్యాల మండల సమితి ఆధ్వర్యంలో డిప్యూటి తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించి చేతులు దులుపుకోవడం సరైంది కాదని ఆయన విమర్శించారు. మండలాలలో పంటలు వేసి నష్టపోయిన రైతులను, పంట వేయకుండా భూమిని వదిలి పెట్టిన రైతులను సమగ్రంగా సర్వే చేసి సరైన నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలలో ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించి ప్రజలను ఆదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడదని ఆయన పేర్కొన్నారు. మండల గ్రామ స్థాయిలో అఖిల పక్ష కమిటీల ద్వారా కరువుని, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు సరైన చర్యలు చేపట్టాలని శ్రవణ్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడిగ సైదులు, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గుండాల సత్తయ్య, షేక్ షరీఫ్, పి దేవేందర్, సద్దాల అశోక్, నర్రా శేఖర్‌రెడ్డి, దేశగాని బాలరాజు పాల్గొన్నారు.

కరువు మండలాల ప్రజలను ఆదుకోవాలి



ప్రజాపక్షం/నల్లగొండ(నార్కట్ పల్లి) : రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించి చేతులు దులుపుకోవడం సరైనది కాదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ విమర్శించారు.సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం తహసీల్దార్ టీ.వేణుగోపాలరావుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో కరువు మూలంగా పత్తి పంట పూర్తిగా దెబ్బతిని రైతాంగం లక్షల రూపాయలు నష్టపోవడం జరిగిందని పేర్కొన్నారు.మండలంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి పంటలు వేయని రైతులను, వేసి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సమగ్ర కార్యాచరణ తయారు చేయాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి అక్బర్,నాయకులు వెంపటి శ్రీనివాస్,వంగాల నాగయ్య,దుబ్బ నరసింహ,తోడుసు సైదులు,చిరబోయిన మల్లయ్య,వంగాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలి

ప్రజాపక్షం/నాంపల్లి :కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎండిన వరి, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి డిమాండ్ చేశారు.మంగళవారం నాంపల్లి మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ దోటి వెంకన్నకు వినతిపత్రం అందజేశారు.అంజయ్య చారి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ఎండిన వరి, పత్తి పంటలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు ఎండిన వరి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు, పత్తి పంటకు ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్టపరిహారాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలోమహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్,సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు,మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య,పల్లె సైదులు,దండిగా వెంకటయ్య,నేరెళ్ల సైదులు, గిరి స్వామి,కానుగుల మహేష్,బుషిపాక యాదయ్య,ఉప సర్పంచ్ చంద్రయ్య,గొడ్డెటి సత్తయ్య,పరిటాల రవి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

